క్లుప్తంగా

అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని వినతి


హైకోర్టు జడ్జి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న న్యాయవాదులు

కదిరి అర్బన్: కదిరిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు ఆదివారం హైకోర్టు జడ్జి, జిల్లా పోర్టు ఫోలియో జడ్జి శ్రీనివాసరెడ్డిని కోరారు. ఈమేరకు ఆదివారం స్థానిక రోడ్లు భవనాల అతిథిగృహంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలో ఉన్న జిల్లా కోర్టుకు కదిరి నుంచి కక్షిదారులు పోవాలంటే ఎన్నో వ్యయప్రయాసలు పడాల్సి వస్తోందన్నారు. కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కదిరిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని విన్నవించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేంద్రరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సుబ్బరాజుగుప్తా, సత్యనారాయణ, ఉమామహేశ్వర్‌రెడ్డి, భైరవప్రసాద్, రామస్వామి, సురేంద్రచౌదరి తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి


ముఖేష్ నాయక్ (ఫైల్)

ముదిగుబ్బ: రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు.. బ్రాహ్మణపల్లి తండాకు చెందిన ముఖేష్‌నాయక్(15) శనివారం బైక్‌పై గ్రామ సమీపంలోని మారెమ్మ గుడి వద్దకు వెళ్తుండగా అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అనంతరం ఇంటికి తీసుకొచ్చారు. రాత్రి కడుపులో నొప్పిగా ఉందని చెప్పడంతో మరోసారి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి మోహన్ నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కేసు నమోదు

కదిరి అర్బన్: వ్యక్తిపై దాడి చేసిన ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాలాజీ అనే వ్యక్తి సరస్వతీ విద్యామందిరం ఎదురుగా పాలీపూరి షాపు నడుపుతున్నాడు. ఈ నెల 25న రాత్రి షాపు మూసేస్తుండగా పట్టణానికి చెందిన బబ్లూ, బాలాజీ, బాబావలి గోబీమంజూరియా ఇవ్వాలని అడిగారు. సరుకు అయిపోయింది షాపు కట్టేస్తున్నాను అని బాలాజీ చెప్పాడు. దీంతో ముగ్గురు బాలాజీపై దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

కదిరి అర్బన్: భూ ఆక్రమణపై పోలీసులు కేసు నమోదు చేశారు. కుమ్మరోళ్లపల్లిలో సర్వే నెంబర్ 381లో ఉన్న తన 40 సెంట్ల స్థలంలో హద్దులు చెరిపేసి 7 సెంట్ల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన శ్యామయ్య అనే వ్యక్తి ఆక్రమించాడని అడపాలవీధికి చెందిన సురేష్‌కుమార్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శ్యామయ్యపై కేసు నమోదు చేసినట్లు సిఐ నారాయణరెడ్డి ఆదివారం తెలిపారు.

దంపతులకు తీవ్రగాయాలు

తనకల్లు: కొక్కంటి క్రాస్‌లోని అమడగూరు రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు...మండలంలోని దండువారిపల్లికి చెందిన వేమనారి తన భార్య ఆదిలక్ష్మమ్మ, మనవడితో కలిసి బైక్‌పై తనకల్లుకు బయలుదేరారు. మబ్బువారిపల్లి దగ్గరకు రాగానే ఎదురుగా వస్తున్న మరో బైక్ వేమనారి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో వేమనారి ముఖానికి, ఆదిలక్ష్మమ్మ కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వందేమాతరం టీం సభ్యులు రమేష్, అశోక్, నవీన్, శ్రీనివాసులు, సుధాకర్, రాజశేఖర్‌నాయక్ తమ ఉచిత అంబులెన్స్‌లో క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఏపీటీఎఫ్ నేతకు నివాళి


పరమేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ధర్మవరం అర్బన్ : పట్టణంలోని ఎన్జీవో హోంలో ఆదివారం ఏపీటీఎఫ్ ఉద్యమ నేత నూతలపాటి పరమేశ్వరరావు తృతీయ వర్ధంతి సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు ఆయనకు నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు పరమేశ్వరరావు పోరాట పటిమను కొనియాడారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాలప్ప, జిల్లా కార్యదర్శి చంద్ర, ఉపాధ్యక్షుడు బలరాముడు, సానే రవీంద్రరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, వాసు, శంకర్‌నారాయణ, ఈశ్వరయ్య, శివానంద, రాఘవేంద్ర, నరసింహులు, జగదీష్, నాగేంద్ర, బాలయ్య, శేషు, జయరాం పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


కదిరి కోర్టులో జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి


ధర్మవరం కోర్టులో జెండాకు గౌరవ వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి


క్యాంప్ కార్యాలయంలో జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న ఎస్పీ రత్న


విజేతలకు బహుమతులు అందిస్తున్న ధర్మవరం ఆర్డీఓ మహేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి


కాకతీయ విద్యానికేతన్‌లో గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న పాఠశాల నిర్వాహకులు


నల్లమాడ తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రంగనాయకులు


ఎన్పీకుంటలో త్రివర్ణపతాకానికి వందనం చేస్తున్న ఎంపీపీ రాము, ఎంపీడీఓ అంజినప్ప

పుట్టపర్తి టౌన్: రాజ్యాంగం పౌరులకు రక్షణ కవచం లాంటిదని ఎస్పీ రత్న పేర్కొన్నారు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ సిబ్బందితో కలసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొత్తచెరువు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాయిత్రి రెడ్డెప్పరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ నటరాజ్, ఏపీఓ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజు, మాజీ ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణలత జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించగా ఎంపీడీఓ నరసింహ నాయుడు జెండాను ఎగురవేశారు. పశువైద్యశాలలో ఏడీ శ్రీనివాసులు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ ఓబిరెడ్డి, పోలీసు స్టేషన్‌లో సీఐ ప్రభాకర్ పతాకావిష్కరణ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఎంపీటీసీ కోటి నరేష్, కోఆప్షన్ కరీంసాబ్ పాల్గొన్నారు.

ప్రశాంతి నిలయం: కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ భారత స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు.

ముదిగుబ్బ: స్థానిక పీవీఎస్ పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాతో ముదిగుబ్బలో ర్యాలీని నిర్వహించారు. పాఠశాల చైర్మన్ పీవీనాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రమాదేవి, పోలీసుస్టేషన్ ఎస్‌ఐ కృష్ణవేణి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేష్, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి శీనా నాయక్ జెండా ఆవిష్కరించారు.

కదిరి అర్బన్: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ, కోర్టు ఆవరణంలో సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కిరణ్‌కుమార్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శివనారాయణస్వామి, ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పోలప్ప జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైఎస్ఎంపీపీ ఆనంద్‌నాయక్, పట్నం సర్పంచ్ చలపతినాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మొటుకుపల్లి ఆర్డీటీ దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ మదన్‌కుమార్, బాబ్జాన్ రెండు వాషింగ్ మిషన్లను బహూకరించారు.

గాండ్లపెంట: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబురావు, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, పీహెచ్‌సీలో వైద్యాధికారి మహేశ్వరమారుతి, పశువైద్యశాలలో పశు వైద్యాధికారి కేశవనాయక్, ఏఓ లక్ష్మీప్రియ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ క్రిష్ణానాయక్ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

ఓడీచెరువు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యలయంలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అనంతాచారి, మిట్టపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ మారగాని కుంట్ల ఫక్రుద్దీన్, కరస్పాండెంట్ సైరాభాను జెండాను ఆవిష్కరించారు.

తనకల్లు: మండల వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రెడ్డెప్ప, గ్రంథాలయంలో లైబ్రేరియన్ మస్తాన్‌వలి జాతీయ జెండాను ఎగురవేశారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి సమీపంలోని సంస్కృతీ విద్యాసంస్థల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చైర్మన్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, డీన్ డాక్టర్ బాలకోటేశ్వరి తదితరులు ప్రసంగించారు. విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో అలరించారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

అమడగూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీఓ మునెప్ప, రెవెన్యూ కార్యాలయం ముందు తహసీల్దార్ రామనాథరెడ్డి, స్టేషన్ ముందు ఎస్‌ఐ వెంకటనారాయణ, ఆస్పత్రి ఆవరణలో వైద్యాధికారి అపర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఎన్పీకుంట: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈటె రాము, ఎంపీడీఓ అంజినప్ప, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ దేవేంద్రనాయక్, ఎమ్మార్సీలో ఎంఈఓలు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వలిబాషా జెండా ఆవిష్కరించారు. ఏపీఓ చంద్రశేఖర్, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుభహాన్, ఈఓఆర్డీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

నల్లచెరువు: గణతంత్ర దినోత్సవంగా సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, డీటీ రవినాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మక్బూల్ బాషా, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, అగ్రీ అడ్వైజరీ కమిటీ మాజీ చైర్మన్ ముస్తఫా పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట హరీష్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మహేష్, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ హేమంత్‌కుమార్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగేంద్రప్రసాద్, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ రెడ్డప్ప జాతీయ జెండాను ఎగురవేశారు. కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో వ్యవస్థాపకుడు మేడాపురం రామిరెడ్డి, కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు పద్మ, సూర్యప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ధర్మవరం: నాగలూరు వద్దనున్న రూపరాజా పీసీఎంఆర్ పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్ రూప రాజాకృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి సమక్షంలో విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు.

తలుపుల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రఫినాయక్ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చెన్నేకొత్తపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. పలువురికి భారత రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ సురేష్‌కుమార్, సీఐ శ్రీధర్ జెండా, సర్పంచ్ ధనుశ్రీ పాల్గొన్నారు.

కనగానపల్లి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి. తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.


పుట్టపర్తిలో జాతీయ పతాకానికి గౌరవవందనం సమర్పిస్తున్న జడ్జి రాకేష్


తాడిమర్రిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి


బత్తలపల్లిలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ త్రివేణి


ఓడీచెరువులో మహనీయుల వేషధారణలో చిన్నారులు


నల్లచెరువులో జెండా వందనం చేస్తున్న అధికారులు


వివిధ వేషధారణలతో సంస్కృతి విద్యాసంస్థల విద్యార్థులు


ముదిగుబ్బలో విన్యాసాలు చేస్తున్న పీవీఎస్ పాఠశాల విద్యార్థులు


విద్యార్థులతో పీసీఎంఆర్ పాఠశాల నిర్వాహకులు

రాజ్యాంగ పరిరక్షణ దేశాభివృద్ధికి దోహదం


సత్యసాయి విద్యాసంస్థల్లో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

పుట్టపర్తి రూరల్: రాజ్యంగ విలువల పరిరక్షణ దేశాభివృద్ధికి దోహదం కలిగిస్తుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్, సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు కోర్టు ప్రాంగణంలో జడ్జి రాకేష్, సత్యసాయి విద్యాసంస్థల్లో ఆర్‌జే రత్నాకర్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ నైతిక విలువలు, ధర్మాచరణ పౌరుల జీవితాల్లో భాగం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగిరెడ్డి, న్యాయవాదులు రహిమాన్, కిష్టప్ప, లెక్కల యధుభూషణ్, నాగేంద్ర, శ్రీనివాస్, భారతీరెడ్డి, బాలాజీనాయక్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


చెన్నేకొత్తపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సురేష్ కుమార్


గాండ్లపెంటలో జాతీయ పతాకాన్ని అవిష్కరిస్తున్న తహసీల్దార్ బాబురావు

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం


కొత్తచెరువులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఈఓ కృష్ణప్ప

పుట్టపర్తి: మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని డీఈఓ కృష్ణప్ప పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తచెరువులోని డీఈఓ కార్యాలయ ఆవరణలో డీఈఓ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా డీఈఓ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. బుక్కపట్నం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ శ్రీనివాసులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రామమోహన్, డైట్‌లో ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మక్బూల్ హుస్సేన్, బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జగదీశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కార్యకర్తల త్యాగం వృథా కానివ్వం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

- కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీలో గుర్తింపు ఉంటుంది
- 2029లో మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయం
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడురూరల్: 'గతంలో వలంటీర్ల వ్యవస్థ కారణంగా కార్యకర్తలను నిర్లక్ష్యం చేశాం. ఇకపై ఆపరిస్థితి ఉండదు. జగనన్న మాటగా చెబుతున్నా.. పార్టీకి పట్టుకొమ్మల్లాంటి కార్యకర్తల త్యాగాలను వృథా కానివ్వం. కార్యకర్తల ద్వారానే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తాం' అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం అనంతపురం నగర శివారులోని తన క్యాంపు కార్యాలయంలో రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందన్నారు. దౌర్జన్యాలకు పాల్పడే టీడీపీ నాయకులు, కార్యకర్తల్లా ఖబడ్దార్.. ఎల్లకాలమూ మీరే అధికారంలో ఉంటారని కలలు కనొద్దని హెచ్చరించారు. అబద్ధాలు, మోసాలు అనే పునాదులపై అధికారంలోకి వచ్చారన్నారు. మీ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు గ్రామాల్లో వర్గాలు, కక్షలకు ఆజ్యం పోస్తే మాత్రం చూస్తూ ఊరుకోమన్నారు. రానున్న రోజుల్లో రిటర్న్‌గిఫ్ట్ ఇస్తామని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారన్నారు. 2014లో ఏ విధంగా అయితే అలివిగాని హామీలు ఇచ్చారో.. 2024లోనూ అంతకు మించి హామీలు ఇచ్చి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ లేదు.. సంక్షేమ పథకాలూ లేవన్నారు. అభివృద్ధి పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో పరిటాల కుటుంబం చేస్తున్న దోపిడీలు, దౌర్జన్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు వల్ల మోసపోతున్నామని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌ను సీఎం చేసుకోవాలనే కసి పెరుగుతోందన్నారు. 2029లో మళ్లీ మనమే అధికారంలోకి రాబోతున్నామన్నారు. రామగిరి జెడ్పీటీసీ నాగార్జున, పార్టీ శ్రీసత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు సానే రాజశేఖర్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, వలంటీర్ విభాగం జిల్లా అధ్యక్షుడు హరినాథరెడ్డి, చెన్నేకొత్తపల్లి, రామగిరి మండల పార్టీ కన్వీనర్లు డోలా రామచంద్రారెడ్డి, మీనుగ నాగరాజు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

బొలెరో బోల్తా

కనగానపల్లి: ముక్తాపురం సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం బొలెరో బోల్తా పడింది. అందులో ఉన్న బియ్యం ప్యాకెట్లతో పాటు టమాట ట్రేలు కిందపడ్డాయి. అందులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయట పడ్డారు.

పోలీసుల పల్లెనిద్ర

కదిరి అర్బన్: దిగువ చెర్లోపల్లిలో ఆదివారం రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ నిరంజన్‌రెడ్డి తన సిబ్బందితో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గ్రామస్తులకు సైబర్ నేరాలు, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ పాల్, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి


మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఫొటోసాయి, నాయకులు

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సూచించారు. ఇటీవల సాయినగర్‌కు చెందిన ఫొటో సాయి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఫొటో సాయిని మాజీ ఎమ్మెల్యే శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు సాగించాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, నెడ్‌క్యాప్ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు ఎస్టీడీ నరసింహులు, సాయికుమార్, రవినాయక్, విజయకుమార్‌నాయక్ పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ


నరసింహులును పరామర్శిస్తున్న నాయకులు

ఎన్పీకుంట: ధనియానిచెరువుకు చెందిన నరసింహులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న సీఈసీ సభ్యుడు పూలశ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి ఆదివారం నరసింహులు ఇంటికి చేరుకొని అతడిని పరామర్శించారు. సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి రూ.20,000, వజ్ర భాస్కర్‌రెడ్డి రూ.20,000, ఆర్బీకే చైర్మన్ చిన్న గంగిరెడ్డి రూ.10,000 నగదును బాధితుడి కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం మెరుగైన వైద్యం అందించడానికి తమ వంతు కృషి చేస్తామని బాధితుడి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఎంపీటీసీ తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వరరెడ్డి, నాయకులు రాఘవయ్య, అల్లాభక్షు, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, చెన్నక్రిష్టారెడ్డి, సంతోష్‌రెడ్డి, సిద్దారెడ్డి, మల్లికార్జునరెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.